కర్నూలు । నంద్యాల
వార్త
18 జనవరి , 2024 గురువారం పేజీలు 4

# సుపరిపాలనకు ప్రతీక మోడీనే..!

**- దేశ అభివృద్ధి కొరకు పాటుపడాలి : నగరూరు రాఘవేంద్ర**



**కర్నూలు విద్య, జనవరి 17, ప్రభుతవార్తః**
భారతీయులందరు సమిష్టి కృషితో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర కోరారు. కర్నూలు నగరం ఆశోక్‌నగర్‌లోని శ్రీభ్రమరాంబ మల్లిఖార్జున దేవాలయంలో దేవాలయాల స్వచ్ఛత కార్యక్రమాన్ని 14వ తేది నుంచి ప్రజా ఉద్యమంగా చేపట్టాలని భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు పొరకలను చేతపట్టి శుభ్రం చేశారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాల్లో రాజకీయాల కతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారత దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన అందిస్తున్నారని కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టించవద్దని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల సమిష్టి కృషితో దేశాభివృద్ధి కొరకు కృషిచేయాలని కోరారు. అయోధ్యరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర ్భంగా నేడు రామనామంతో దేశం నిండిపోయిందని తెలిపారు. ఈకార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త విజయమ్మ అరుణ, పూజారి మధుసూదన్ మూర్తి, కర్నూలు బిజెపి సెక్రెటరీ లోకేశ్వరయ్య, సుధాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శివ శెట్టి పాల్గొన్నారు.

## ఏసిబికి అందిన లేఖ దర్యాప్తుకోసం పంపిన..
# విజ్ఞాపన మాత్రమే

**- దర్యాప్తుపై నిర్థిష్టమైన ఆర్డర్ కాదు**



**కర్నూలు న్యూసిటి, జనవరి 17, ప్రభుతవార్తః**
05-06-2018 తేదితో ఏసిబికి అందిన లేఖ దర్యాప్తుకోసం పంపిన విజ్ఞాపన మాత్రమే దర్యాప్తుపై నిర్థిష్టమైన ఆర ్డర్ కాదు. దర్యాప్తు జరుగుతూ ఉందని సిఐడి చెబుతున్న దానిని అమోదించలేము. ఈవిషయంలో హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని నేను ఆమోదించడం లేదు.చేసిన అరోపణలు అధికారిక విధులకు సంబంధించినవా? లేక వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేసినా? అని నిర్ణయించి అప్పుడు మాత్రమే 17ఎ చట్టం వర్తింపచేయాలని వాదన చేస్తున్నారు. కానీ దర్యాప్తు అధికారి/సంస్థ ఈరకమైన ప్రయత్నం చేశారని నమ్మకం కలిగించే విధంగా అధారాలు కోర్టు ముందు ఉంచలేదని బిటి నాయుడు పేర్కొన్నారు. అవినీతి నిరోధక చట్టం సవరణ ద్వారా వచ్చిన సెక్షన్ 17ఎ అమలులోకి రావడానికి ముందు 22-6- 2018 ముందు చంద్రబాబుపై...

2లో

# మూడో వ్యక్తి వైపే.. మొగ్గు..!?



**ఆదోని అసెంబ్లీ అభ్యర్థిగా కొత్త వారు కావాలని ప్రజానీకం కోరుకుంటుందా...? ఆ ఇద్దరి ప్రజాప్రతినిధుల వైఖరి కారణంగా ఇసుగెత్తారా...? ఆదోని అభివృద్ధి మాటకు వస్తే సామాన్యుడు మండిపడు తున్నాడా...? విసుగెత్తినా వేరే మార్గం లేక ఈ ఇద్దరి పట్ల ఇన్నాళ్లు ఆదరణ కలిగి ఉన్నారా...? పాలక నేతను మార్చుకోవాలనే ఆలోచనలో ఉన్నారా...? ముచ్చటగా మూడో వ్యక్తి రాజకీయ ఆరంగేట్రం చేస్తే ఆదరిస్తారా...? అంటే అవుననే సమాధానం సర్వత్రా వస్తుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేనంతగా ప్రజా వ్యతిరేకత ఈ ప్రజా ప్రతినిధులకు ఎందుకు వచ్చిందో ఓసారి పరిశీలిద్దాం...**

**ఆదోనిటౌన్, ప్రభాతవార్త:**

కర్నూలు పార్లమెంట్‌లో ఆదోని నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. డివిజన్ కేంద్రమే గాకుండా సౌకర్యవంతమైన రైలే ్వ రవాణా కలిగి రెండో ముంబాయిగా ఆదోని ఒక ప్పుడు ప్రసిద్ధి. ఆయిల్ మిల్లులు, జిన్నింగ్ ఫ్యాక్టరీలలో పనిచేసే వేలాది గ్రామిక కుటుంబాలతో ఒకప్పుడు పట్టణం కళకళ్లాడేది. ఇది ఒకప్పటి కథ.... మాట....! అయితే పట్టణ పురోగతిలో పనితనం చూపని పాలకుల నిర్లప్తత కారణంగా ఆదోని మోడుబారి విలపిస్తుందనేది నేటి మాట. ఆదోని అభివృద్ధిపై ఎందుకో ఏ ఒక్క నేతకు చిత్తశుద్ధి లేదనే అనిపిస్తుంది. అభివృద్ధిపై సామాన్య ప్రజానీకాన్ని ఎవరిని టచ్ చేసినా తాజా, మాజీలపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంక్షేమం కంటే ఇరువురి సౌలభ్యమే లక్ష్యంగా పాలన సాగించారనే అపప్రద మూటగట్టుకున్నారు. ఎవరు గెలిచినా ఎవరు ఓడినా.. ఇద్దరి కనుసన్నల్లో ఆదోని జనం నడవాలనే వికృత బుద్ధి మాత్రం స్పష్టంగా కనబరిచారు. అభివృద్ధి మాట గాలికి వదిలేసి ప్రభుత్వం నుంచి పొందే లబ్ధి విషయంలో సిక్సిటి.... పార్టీ అనే ముద్రను బలంగా వేసుకున్ననరు. నియోజకవర్గం అభివృద్ధి పట్ల ఆకాంక్ష కలిగిన కొందరు యువత స్వేచ్ఛ వాయువులు పీల్చుకొని నేతలను నిగ్గదీసి అడుగుతున్నారు. సోషల్ మీడియా వేదికగా దుమ్మెత్తి పోస్తున్నారు.

**- మూడో వ్యక్తి పట్ల ప్రజానీకం మొగ్గు**

నియోజక వర్గం ప్రజలు మూడో వ్యక్తి పట్ల మొగ్గు చూపుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. గత్యంతరం లేక మార్పుకు నోచుకోలేదు కానీ రాజకీయంగా ప్రత్యామ్నాయం వస్తే కచ్చితంగా ఆ ఇద్దరికీ బుద్ధి చెబుతామంటున్నరు ప్రజలు. మూడేసి సార్లు ఏలిన శాశ్వతంగా గుర్తిండే పనులు ఏవి చేయలేదంటున్నారు. పచ్చనేత హయాంలో తమ్ముడు పరకాయ ప్రవేశం చేసి అడ్డంగా దోచుకోగా, నీఇ వర ం పీరియడ్‌లో సుకుమారుడు ఒకరు పొరక పట్టి ఊడ్చేశారని జనం గంప గుత్తగా మాట్లాడుకుంటున్నారు. ఇరువురి సంబంధికులు ప్రధాన ఆదాయ వనరులుగా ఇసుక, మద్యం, కబ్జా, మూడు ముక్కలాట, బెట్టింగ్, సెటిల్‌మెంట్లు ఎజెండాగా పెట్టుకొని దోచేశారనే విమర్శలు ఉన్నాయి . ఇప్పటికీ ఇద్దరి నాయకుల మధ్య అంతరంగిక ఒప్పందం ఉన్న కారణంగానే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

• వివరాలు 2లో

## ప్రధాని మోదీని కలిసిన.. టీజీ వెంకటేష్



**కర్నూలు విద్య, జనవరి 17, ప్రభాతవార్తః**
శ్రీసత్యసాయి జిల్లా పాలసముద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నేషనల్ అకాడమీ అఫ్ కస్టమ్స్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కొటిక్స్ అకాడమీ ప్రారంభోత ్సవానికి విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఘనస్వాగతం పలికారు. రెండు పర్యాయాల పాటు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా పనిచేసిన టీజీ వెంకటేష్‌ను ప్రధాని మోదీ కుశల ప్రశ్నలు వేసి బాగోగులను విచారించారు.

## సంక్రాంతి బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి..!



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి17, ప్రభాతవార్త :**
శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకోని పంచాహ్నికదీక్షతో ఏడు రోజుల పాటు నిర్వహించబడే బ్రహ్మోత్సవాలు ఐఆరవ రోజైన బుదువారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. ఈ ఉత్సవాలల్లో బాగంగానే యాగశ్రాళలో శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, మహదాశీర్వచనం జరిపించబడ్డాయి. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగందద్రవ్యాలు, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించి యాగపూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. అనంతరం వసంతోత్సవం జరిపించబడింది. వసంతోత్సవం తరువాత చండీశ్వరస్వామికి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా అవబృధ స్నానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఈఓ డి. పెద్దిరాజు, మండలి సభ్యులు ఓ. మదుసుధన్‌రెడ్డి, ఏఈఓ మొహన్, సంబందిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**సదస్యం-నాగవల్లి:** సంక్రాంతి బ్రహ్మోత్సవాలో బాగంగానే సాయంకాలం స్వామిఅమ్మవార్ల నిత్యకల్యాణమండపంలో సదస్యం మరియు నాగవల్లి కార్యక్రమాలు జరిపించబడ్డాయి. సదస్యం కార్యక్రమంలో వేదపండింతులచే వేదస్వస్తి, నిర్వహించబడ్డాయి. నాగవల్లి కార్యక్రమంలో సంక్రాంతి పర్వదినాన్న కల్యాణోత్సవం జరిపించబడిన అమ్మవారికి ఆగమశాస్త్రం సంప్రదాయం మేరకు మేట్టెలు, నల్లపూసలను సమర్పించబడ్డాయి.

**ధ్వజావరోహణ:** బ్రహ్మోత్సవాలలో భాగంగా సాయంకాలం ధ్వజావరోహణ కార్యక్రమం జరిపించబడింది. ఈ ధ్వజావరోహణ కార్యక్రమంలో ఉత్సవాల మొదటిరోజున బ్రహ్మోత్సవ ప్రారంభ సూచకంగా ఆలయ ధ్వజస్తంభంపై ఆవిస్కరింపజేసిన ధ్వజపటం అవరోహణ చేయబడింది.

# షర్మిల రాక.. కాంగ్రెస్‌కు పునర్జీవమేనా..!

- రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల సాంప్రదాయ ఓటు బ్యాంకు కాంగ్రెస్‌కు లభించేనా..
- కుమారుడి వివాహం తరువాత పార్టీపై షర్మిల ఫోకస్..
- జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర చర్చ..

**ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలిగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలను ఎఐసీసీ పెద్దలు నియమించింది.. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ మంగళవారం ఉత్తర్వులిచ్చారు.. దీంతో జిల్లాలో రాజకీయ సమీకరణలు మారే అవకాశాలు కన్పిస్తున్నాయి.. ఇప్పటి వరకు జిల్లాలో స్థబ్ధతగా ఉన్న కాంగ్రెస్ పార్టీ షర్మిల రాకతో పార్టీ తిరిగి జీవం పోసుకుంటుందన్న చర్చ ఆ పార్టీ వర్గాల నుంచి వినిపిస్తోంది..**



2లో

**కోసిగి, జనవరి 17, ప్రభాతవార్త**
ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించడంతో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా నష్టపోయింది.. ప్రధానంగా 2019 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన అభ్యర్థులకు కనీసం డిపాజిట్లు కూడా రాలేదు.. దీంతో పార్టీ క్యాడర్ మొత్తం తీవ్ర నిరాశకు గురైంది.. కాగా జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామీణ కార్పొరేషన్‌లలో ఒక్క స్థానాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోలేదు.. కేవలం మొక్కుబడిగా జిల్లా కమిటీలు, మండల కమిటీలు ఉన్నాయే తప్ప ఆచరణలో యాక్టివ్‌గా లేని పరిస్థితి నెలకొంది...వైఎస్ షర్మిల పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తరువాత వైఎస్ అభిమానులు, పాత కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బయటకు వచ్చి సంఘీభావం తెలిపే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.. దివంగత ముఖ్యమంత్రి డా. రాజశేఖర్‌రెడ్డి మరణించిన తరువాత అధిష్టానం జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించకపోవడంతో ఆయన కాంగ్రెస్ పార్టీ నుండి బయటకు వచ్చి ఒంటరిగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించడం జరిగింది.. దీంతో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజలు జగన్ పార్టీని ఆదరించక పోవడంతో వైకాపా ఓటమి పాలు కాగా 2019 ఎన్నికల్లో ఘన విజయం సాధించింది.. దీంతో కాంగ్రెస్ పార్టీని వైకాపా పూర్తిగా ఆక్రమించింది.. పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారుతూ వచ్చింది..కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అధిష్టాన వర్గం నుంచి కూడా ఎటువంటి ప్రయత్నం జరగలేదు.. ఫలితంగా పార్టీ పరిస్థితి రాష్ట్రంలో అదోగతి పాలైంది.. రెడ్డి, బిసీ, ఎస్సీ, ఎస్టీ, మెనార్టీల సాంప్రదాయ ఓటు బ్యాంకు పూర్తిగా వైకాపా వైపు మళ్లింది.. అలాగే కాంగ్రెస్ నేతలందరూ వలస వెళ్లారు..దీంతో కాంగ్రెస్‌లో చెప్పుకోదగ్గ నేతలే కరువయ్యారు.. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలో జనసేన, టిడీపీ పొత్తులతో ఎన్నికల బరిలోకి...



# శిలాఫలకం.. సెగ..!

- రంగంలోకి జిల్లా కలెక్టర్
- దళిత ఎమ్మెల్యేను మరిచావా మాండ్ర
- సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన వైకాపా ప్రజాప్రతినిధులు
- మాకు సమాచారం లేదంటున్న అధికారులు

**జిల్లా కలెక్టర్ నన్ను సస్పెండ్ చేసినా భరిస్తా... కానీ నా పరిధిలో నా అధికారం మాత్రమే నేను ఉపయోగిస్తా. అంతేగానీ శిలా ఫలకాన్ని నేను తొలగించలేను. మాకు ఎలాంటి సమాచారం లేదంటున్న ఎంపీడీఓ, వెంటనే విచారించండి అని ఆదేశలు ఇచ్చిన జిల్లా కలెక్టర్... రంగంలోకి దిగిన అధికారులు. దళిత ఎమ్మెల్యే ప్రోటోకాల్ విషయం టీడీపీ మరించిందా లేక నిర్లక్ష్యమా, అందుకు నిరసనగా తామంతా సర్వసభ్య సమావేశన్ని బహిష్కరిస్తున్నామంటూ వైకాపా ప్రజాప్రతినిధులు, శిలా ఫలకం ప్రోటోకాల్ లేపిన సెగ ఎన్నికల ముందు టీడీపీ, వైకాపా పార్టీల మధ్య అగ్గి సెగ రాజుకుంది.**

2లో



**మిడుతూరు, జనవరి17, ప్రభాతవార్త;**
మిడుతూరు మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించాల్సి ఉంది. ఉదయం 10;30 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశానికి అన్ని ఏర్పాట్లు జరిగాయి. అధికారులు కుర్చీలలో ఆసీనులయ్యారు. సమయం 11 గంటలు దాటినా ప్రజా ప్రతినిధులు ఎవరూ సమావేశం..

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు - కలెక్టర్ డా.సృజన

**కర్నూలు, జనవరి 17, ప్రభాతవార్త :**
జిల్లా లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 27వ తేదిలోపు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024, పోలింగ్ స్టేషన్ లలో మౌలిక సదుపాయాల కల్పన, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ లోపు అన్ని పోలింగ్ స్టేషన్ లలో ర్యాంప్, రన్నింగ్ వాటర్, పవర్ సాకెట్/ట్యూబ్‌లైట్‌లు, విద్యుత్ సరఫరా ఏర్పాట్ల తో పాటు పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఇతర అడ్డంకులు ఏమైనా ఉంటే తొలగించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా వికలాంగుల కోసం వీల్ చైర్, షేడ్ తదితర సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.. ఈ మేరకు నోడల్ అధికారులు, ఈ ఆర్ ఓ లకు ఆదేశాలు ఇచ్చామని కలెక్టర్ తెలిపారు.. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పోలింగ్ స్టేషన్ లను పరిశీలించి ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకొస్తే సవరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు ..ఈ నెల 9వ తేది వరకు వచ్చిన ఫార్మ్ లను క్లియర్ చేయడం జరిగిందన్నారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి రాయలసీమ యూనివర్సిటీ లో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ రూమ్స్, డిస్పాచ్ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నామని, వాటిని కూడా రాజకీయ పార్టీ ప్రతినిధులకు చూపించడం జరుగుతుందన్నారు. అనంతరం రాజకీయ పార్టీ..



2లో

## తరతరాలకు చెరగని.. కీర్తి సంపన్నుడు..ఎన్‌టిఆర్..!

**- నేడు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి..**



2లో

**కోసిగి, జనవరి 17, ప్రభాతవార్త :**
"అనుభవించని రాజసం లేదు.. రాజీ పడని వ్యక్తిత్వం.. అందుకోని సన్మానం లేదు.. తరతరాలకు చెరగని కీర్తి సంపన్నుడుగా వెలిగిన ఎన్‌టిఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాడు.. అటు సినిమా, ఇటు రాజకీయ రంగంలో ఓ సార్వభౌముడిగా జీవించిన నందమూరి తారక రామరావు 1996 జనవరి 18వ తేదీన తన విశ్వరూపాన్ని చాలించాడు"..
కృష్ణ జిల్లాలో ఓ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రామారావు తాను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి తాను ఇష్టపడిన సినిమా రంగంలో

# వైసీపీలో.. పాత కాపులే సేఫ్..!?

- వారసులతో కష్టమట..
- తనయులకు నో ఎంట్రీ..!
- ఆర్డర్ పదిలమేనా..!













**ఎన్నికల కురుక్షేత్రం సమీపిస్తున్న కొద్ది నాయకులలో టెన్షన్ మొదలైంది మూడు పార్టీలలో ఈ టెన్షన్ మొదలైందనే వాదనలు వినిపిస్తున్నాయి ముఖ్యంగా వైసీపీ పార్టీలో ఎప్పుడు ఎవరిని ప్యాలెస్ కు పిలిపిస్తారు.. అక్కడ ఏం జరుగుతుందో అనే టెన్షన్ వారిని పట్టిపీడిస్తుందన్న వాదనలు ఉన్నాయి అయితే.. వారసుల ఎంట్రీ కోసం ప్రయత్నించిన నాయకులకు నిరాశే మిగిలింది..! ఈ దఫా పాత కాపులకే టికెట్లు కేటాయించాలని అధిష్టానం ఆలోచించి పాతవారికి దాదాపు 99 శాతం కేటాయించినట్లు సమాచారం. నంద్యాల పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా అందులో దాదాపు 6 స్థానాలు పాతముఖాలే కనిపిస్తున్నాయని తెలుస్తోంది ఒక్క నందికొట్కూరు మాత్రం ఆర్డర్ అవుట్ అయినట్లు సమాచారం..!?**

**నంద్యాల, జనవరి 17 ప్రభాతవార్త ప్రతినిధి:**
డోన్ నుండి వైసిపి అరంభము నుండి అంటే 2014నుండి వరుసగా రెండు మార్లు విజయం సాదిస్తు రెండవ మారు అర్ధిక మంత్రిగా కొనసాగుతున్న బుగ్గన రాజేంద్రనాదునికే మళ్లి మూడవ సారి ఛాన్సు ఇస్తున్నారని ప్రాదమికంగా తేలింది. అలాగే కాంగ్రెస్ పార్టి హయాము నుండి వరుసగా విజయ పరంపర కొనసాగిస్తున్న కేవలము రెండు పర్యాయాలు మాత్రమే ఒటమిచవి చూసిన సీనియర్ నాయకుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డికే తిరిగి పాణ్యం టికెట్టు కేటాయించాలని అదిస్టానము నిర్ణయించినట్లు సమాచారము. అయితే ఇక్కడ నుండి తన వారసుడు కాటసానివీర నరసింహారెడ్డికి టికెట్టుకేటాయించాలని అయన వైసిపి అదిస్టానం ముందు ప్రతిపాదించడముతో దానిని అదిస్టా నము సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. అలాగే మరోక నాయకుడు శిల్పా చక్రపాణరెడ్డి

2లో

# షర్మిల రాక.. కాంగ్రెస్‌కు పునర్జీవమేనా..!

(మొదటి పేజీ తరువాయి ) : దిగనున్నాయి.. ఇక 2024 సంవత్సరంలో జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆ మూడు పార్టీల తరుపున టిక్కెట్లు ఆశించి భంగపడ్డ నేతలందరూ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుని పోటీలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.. రానున్న ఎన్నికల్లో వైకాపా, టీడీపీ, జనసేన, కాంగ్రెస్ పార్టీలు పోటీలోకి దిగనున్నాయి.. కాగా ఇటీవల కొంత మంది సీనియర్ రాజకీయ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.. అలాంటి వారందరు ప్రత్యామ్నయంగా కాంగ్రెస్ పార్టీని ఎంచుకునే అవకాశాలు ఉన్నాయి.. గతంలో కాంగ్రెస్ పార్టీ అంటే ముందుకు రానీ నేతలు నేడు కొంత మంది నేతలు మేమున్నామంటూ ముందుకు వచ్చే పరిస్థితులు నెలకున్నాయి.. వైకాపా పార్టీ ఆవిర్భవించక ముందు కాంగ్రెస్ పార్టీకి రెడ్లు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, బీసీలు మద్దతు పలికేవారు.. దీంతో కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా ఉండేది.. కానీ రాష్ట్ర విభజన చేసిన తరువాత కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యింది.. అదే విధంగా వైకాపా ఆవిర్భవించిన తరువాత రాజశేఖర్‌రెడ్డి అభిమానంతో రెడ్లు, ఎస్సీలు,ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు ఆ పార్టీకి వెన్నెముకగా నిలిచారు.. కాగా నేడు రాజశేఖర్ రెడ్డి తనయ షర్మిల ఏపీ పీసీసీ బాధ్యతలు చేపట్టిన తరువాత ఆ వర్గాల్లోని కొంత శాతమైన షర్మిలాకు మద్దతు తెలిపే అవకాశాలు ఉందన్న ఆలోచనలో ఎపిసీసీ పెద్దలు ఉన్నట్లు సమాచారం.. అదే జరిగితే వైకాపాకి భారీగానే నష్టం జరిగే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు చర్చించుకుంటున్నారు.. ప్రధానంగా ప్రత్యామ్నయ పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఊపందుకోవడంతో తెలుగుదేశం, జనసేన, వైకాపా పార్టీల తరుపున టిక్కెట్లు రాని వారికి పెద్ద ఫ్లాట్‌ఫామ్‌గా కాంగ్రెస్ మారుతోంది.. గతంలో కాంగ్రెస్ పార్టీ అసలు లేకపోవడంతో ఆ మూడు పార్టీలే దిక్కు అంటూ నేతలు వాటిలోనే మగ్గి ఉన్నట్లు తెలుస్తోంది..అలాంటి వారందరికి కాంగ్రెస్ పార్టీ ఊతం ఇచ్చినట్లైయింది.. రానున్న రోజుల్లో జిల్లా, మండల, గ్రామ కమిటీల ద్వారా పూర్వ వైభవం వచ్చే అవకాశం ఉందన్న ఆలోచనలో ఎపిసీసీ పీసీసీ పెద్దలు ఉన్నట్లు చెప్పుతున్నారు. మొత్తం మీద షర్మిల రాకతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పుంజుకునే అవకాశాలు లేకపోలేదన్న చర్చ ఆ పార్టీ నేతల నుండి వినిపిస్తోంది..ఇక కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎటువంటి నిర్ణయం తీసుకుంటుదోనని, కాంగ్రెస్ పార్టీకి జీవం పోసేందుకు ఎలాంటి కసరత్తు చేస్తుందోననే ఆసక్తికరంగా మారింది.. తన కుమారుడు రాజారెడ్డి వివాహం ముగిసిన తర్వాతనే షర్మిల రాజకీయాలపై పూర్తి స్థాయి దృష్టి పెట్టే అవకాశం ఉంది.. ఏది ఏమైనా షర్మిల పీసీసీ బాధ్యతలు చేపట్టడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీలో జోష్ కనిపిస్తుందని చెప్పాలి..

## మూడో వ్యక్తి వైపే మొగ్గు..

(మొదటి పేజీ తరువాయి ) : రాసి రంపాన పెట్టాలంటే కోకొల్లలుగా తప్పిదాలు ఎత్తి చూపొచ్చు అంటున్నారు. రాష్ట్రం అంతటా పచ్చ మీడియాకు బ్లూ మీడియాకు మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో రచ్చ జరుగుతుంటే ఇక్కడ మాత్రం పచ్చ గడ్డి కాదు కదా వరిగడ్డి వేసినా అంటబెట్టినా పుల్ల ఆరాల్సిందే కానీ గడ్డి మాత్రం తగలబడదు... దటీజ్ తాజా మాజీల సిక్కిటి.... పార్టీ...!

**- విసుగెత్తిన జనం... వేరే మార్గం లేక...**

ఆ ఇద్దరి పాలనలో విసుగెత్తిన జనం విధిలేక ఎవరో ఒకరికి జై కొట్టాల్సిన పరిస్థితి. ఉంటే ఇతడు... పోతే అతడు అన్న చందంగా ఎన్నిక ప్రక్రియ మారింది. టీడీపీ, వైసీపీ పార్టీలలో ప్రత్యామ్నాయం లేక కాదు కానీ ఆ ఇద్దరి ప్రజానేతల చెల్లుబాటు వైకరి కారణంగా విపత్కర పరిస్థితులు దాపురించాయి. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉన్నా ప్రధాన పార్టీల అబ్యర్థులుగా ఈ ఇద్దరు చెరో ఓ పార్టీ నుంచి పోటీలో ఉండడంతో ఎవరో ఒకరికి జై కొట్టాల్సిన ఆవశ్యకత కనిపిస్తుంది. ప్రత్యామ్నాయంగా రాజకీయాల్లో రావడానికి ఔత్సాహికులు ఉన్నా ఈ ఇద్దరి తెర వెనుక కుయుక్తులకు కలత చెందుతున్నారు. చెరో మూడుసార్లు ఆదోని ఎమ్మెల్యేలుగా తిరుగులేని ముద్ర వేసుకున్నారే కానీ అభివృద్ధి బాటలో ఎదురులేని నేతలుగా మాత్రం ముద్ర వేసుకోలేక పోయారు. మతాల పట్ల కపట ప్రేమ.... కల్లిబొల్లి మాటలు తప్పా మనసా... వాచా కర్మేనా వ్యవహరించిన దాఖలాలు లేవని చెబుతున్నారు విశ్లేషకులు. నేటికీ అన్నింటా అరకొర అభివృద్ధి కనిపిస్తుందంటారు. బైపాస్ రోడ్, డిగ్రీ కళాశాల... ముస్లీం మైనార్టీల షాదికానా, సమ్మర్ స్టోరేజ్ నిర్మాణం, మున్సిపల్ కాంప్లెక్స్ వేలం పాట, మున్సిపాలిటీ పరిధిలో ఆయా మార్కెట్ల అభివృద్ధి, అలాగే మున్సిపల్ ఖజానాకు చేరాల్సిన బకాయిలు, ఇలా అనేక అంశాల్లో పాలకుల నిర్లక్ష్యం కనిపిస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు

(మొదటి పేజీ తరువాయి ) : ప్రతి నిధులు పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కె.పుల్లారెడ్డి, ఎస్.రాజేష్ బాబు, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్.వి.ప్రసాద్, బిజెపి స్టేట్ ఎలక్షన్ సెల్ ప్రతినిధి సాయి ప్రదీప్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ తన ఛాంబర్ లో నోడల్ అధికారులు ఆర్ అండ్ బి ఎస్ ఈ నాగరాజు, టిడ్కో ఎస్ ఈ లతో సమావేశమయ్యారు.. రాయలసీమ విశ్వవిద్యాలయంలో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లకు సంబంధించిన లేఔట్ లను పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.

## తరతరాలకు చెరగని.. కీర్తి సంపన్నుడు.. ఎన్‌టిఆర్..!

(మొదటి పేజీ తరువాయి ) : చేరి మహోన్నత నటుడుగా ఎదిగి దర్శకుడై, నిర్మాతగా, ఎగ్జిబ్యూటర్‌గా, స్టూడియో యజమానిగా, ముఖ్యంగా సినిమా రంగంలో స్క్రిప్ట్ రచయితగా మారి, అంతకంటు ముఖ్యంగా రాజకీయ పార్టీ అధినేతై, పరిపాలనా దక్షుడై, ప్రతిపక్ష నాయకుడై, తెలుగు ప్రేక్షకుల ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న కారణ జన్ముడు నందమూరి తారక రామారావు.. 1949లో మనదేశం చిత్రంలో పోలీసు ఆఫీసర్‌గా చిన్న పాత్రతో సినిమా రంగంలో ప్రవేశించారు.. ఈ చిత్రానికి దర్శకుడు ఎల్‌వి.ప్రసాద్, తర్వాత ఎన్నో సాంఘీక చిత్రాలలో నటించిన రామారావు విజయ వారి ప్రతిష్టాత్మకమైన మాయా బజార్ చిత్రంలో శ్రీకృష్ణుడిగా నటించి సాక్షాత్ శ్రీకృష్ణుడుగా ప్రజల హృదయాలలో ముద్ర వేసుకున్నాడు.. అది మొదలు కుని శ్రీకృష్ణార్జునయుద్ధం, శ్రీకృష్ణపాండవీయం, శ్రీకృష్ణ సత్య, మొదలైన ఎన్నో చిత్రాలలో శ్రీకృష్ణుని పాత్రను అద్వితీయంగా పోషించి కలియుగ శ్రీకృష్ణుడిగా స్థానం సంపాదించుకున్నారు.. అలాగే రాముడిగా లవకుశ, ఆయన నటన కౌశల్యానికి నిలువటద్దం.. లవకుశలో ఆయన ప్రదర్శించిన హావాభావాలు, డైలాగులు, భావా ప్రకటన నభూతో నభవిష్యత్.. అంతేకాక భీష్మలో భీష్ముడుగా, దానవీర శూరకర్ణ చిత్రంలో ఐదు పాత్రలలో నటించి దుర్యోధనుడిగా ప్రేక్షకుల్ని మైమరింపారు..ఇక సాంఘీక చిత్రాలు రక్తసంబంధం, రాముడుబీముడు, రాము, దాగుడుమూతలు, గుండమ్మకథ, జస్టీస్‌చౌదరి, కొండవీటి సింహం, బొబ్బిలిపులిలాంటి చిత్రాలలో అమోఘమైన నటన ప్రదర్శించి జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డును కైవసం చేసుకున్నారు.. మద్రాసు నుండి హైదరాబాద్‌కు మకాంమార్చి రామకృష్ణ సూడియో నిర్మించి ఎన్నో సినిమాలను నిర్మించారు.. ఇక 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి తన చైతన్య రథంతో రాష్ట్ర మంతటా తిరిగారు.. ప్రజలను సమస్యల పట్ల ప్రభావితం చేసి కేవలం 9 నెలల్లో అనగా 1983 జనవరిలో జరిగిన రాష్ట్ర ఎన్నికల్లో 200 సీట్లు అఖండ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఓ అనుభవజ్ఞుడైన రాజకీయ దురంధరుడిగా కొత్త జీవితాన్ని ప్రారంభించారు.. క్రమశిక్షణ, ఆత్మగౌరవం,పేదల సంరక్షణ అనే మాటలంటే అమితంగా ఇష్టపడే రామారావు అనేక పథకాలను రూపొందించారు..కొన్నింటిని సంస్కరించారుకూడా.. రెండు రూపాయల కిలో బియ్యం దగ్గర్నుంచి ఆడపడుచులకు ఆస్థిలో హక్కు వరకు ఎన్నో పథకాలకు ఆయను రూపకర్త.. 1984లో ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో లోక్‌సభలో తెలుగుదేశం ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యతలు నిర్వహించింది.. 1989 ఎన్నికల్లో పరాజయం కాగా, తిరిగి 1994లో 216 అసెంబ్లీ సీట్లతో గెలుపొంది తెలుగుదేశంను తిరిగి అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత రామారావుదే.. ఆయన ఆలోచన ఎప్పుడూ సంక్షేమ కార్యక్రమాల మీదే.. అందుకే ప్రజలను దేవుళ్లుగా, సమాజమే దేవాలయంగా భావిస్తూ వచ్చారు.. 1968లోనే భారత ప్రభుత్వం పద్మశ్రీని అందజేసి గౌరవించింది.. ఆయన మరణించి 28 ఏళ్లు అవుతున్నా తెలుగుప్రజలు రామారావుని గుర్తించుకోవడం తెలుగు సంప్రదాయం..

## శిలాఫలకం.. సెగ..!

(మొదటి పేజీ తరువాయి ) : గదిలోకి రాలేదు. ఎంపీడీఓ నాగశేషాచలరెడ్డి సమావేశాన్ని నిర్వహించడానికి కోరం కోసం వేచి చూస్తున్నాడు. అయినా సర్వసభ్య సమావేశం ఆరంభం కాలేదు. కొంతసేపటికీ ఎంపీపీ గది నుంచి ఎంపీడీఓకు పిలుపువచ్చింది. ఆ గదిలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు తుపాకులనభిరసూల్‌తో పాటు వైకాపాకు చెందిన వివవి గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఎంపీడీఓతో మాట్లాడుతూ చింతపల్లి గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం వేసిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఇటీవల నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి ఎలా ప్రారంభిస్తాడని ప్రశ్నించారు. దీంతో వైకాపా, టీడీపీల మధ్య సెగ రాజుకుంది. టీడీపీ పార్టీ నాయకులు ప్రారంభించిన శిలాఫలకంలో మొదటి పేరు మాండ్ర శివానందరెడ్డి, గ్రామ సర్పంచ్ గని రమణమ్మలతో పాటు మరికొందరి పేర్లు ఉన్నాయి. అయితే ప్రోటోకాల్ ప్రకారం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ పేర్లు శిలాఫలకంలో పొందుపరచలేదు. ముఖ్యంగా మాండ్ర శివానందరెడ్డి ఏ అధికారంతో సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారని వైకాపా నాయకులు అక్కడ చేరుకున్న అధికారులను ప్రశ్నించారు. గతంలో నాగలూటి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే తోగరు ఆర్థర్‌ను ఆహ్వానించలేదని దళిత ఎమ్మెల్యే కనబడలేదా అంటూ మాండ్ర శివానందరెడ్డి విమర్శించాడని, అయితే అప్పుడున్న శిలాఫలకంలో ఎమ్మెల్యే పేరు ఉందని, ఇప్పుడు చింతలపల్లి గ్రామంలో ప్రారంభోత్సవం చేసిన శిలాఫలకంలో ఎమ్మెల్యే, ఇతర ప్రజ్ఞాతినిధుల పేర్లు లేకుండా శిలాఫలకం ఏర్పాటు చేసి సీసీ రోడ్డును ఎలా ప్రారంభిస్తాడని, ఇప్పుడు మాండ్రకు దళిత ఎమ్మెల్యే కనిపించలేదా అని వైకాపా ప్రజాప్రతినిధులు, ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, జెడ్పీటీసీ పర్వత యుగంధరర్రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు విమర్శించారు. ఈ సమస్య జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో సంబంధిత అధికారులు చింతలపల్లి గ్రామానికి వెళ్లి శిలాఫలకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఈఓపీఆర్‌డీ, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఇచ్చిన నివేదికను డీపీఓకు పంపుతామన్నారు. తదుపరి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా నాకు గానీ, సంబంధిత అధికారులకు గానీ శిలాఫలకం ఏర్పాటు, సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం గురించి ఎవరూ సమాచారం ఇవ్వలేదని ఎంపీడీఓ అన్నారు. సంబంధిత అధికారుల అనుమతి లేకుండా ఇలాంటి పనులు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని, మంచి పద్ధతి కాదని, శిలాఫలకంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా చింతలపల్లి గ్రామంలో మినీ ట్యాంకుల నుంచి నేరుగా కొందరు తమ ఇళ్లకు ప్రత్యేక పైపులను వేసుకున్నారని, ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని వైకాపా ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చారు. అయితే చింతలపల్లి గ్రామంలో నెలకొన్న శిలాఫలకం ప్రోటోకాల్ సమస్య పరిష్కారం అయ్యేదాకా తాము మండల సర్వసభ్య సావేశనికి హాజరుకామని వైకాపా ప్రజాప్రతినిధులు తేల్చి చెప్పారు. ప్రోటోకాల్‌పై నిరసనగా తాము మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు వైకాపా ప్రజాప్రతినిధులు తెలిపారు. ఏది ఏమైనా శిలాపలకం సెగ వైకాపా, టీడీపీ పార్టీల మధ్య ప్రత్యక్ష విమర్శలకు తెర లేచినట్లేనని పరిశీలకులు అంటున్నారు. మరి శిలాఫలకం సెగ ఎందాక తీసుకెళ్తుందో వేచి చూద్దాం.

## వైసీపీలో.. పాత కాపులే సేఫ్..!?

(మొదటి పేజీ తరువాయి ) : సంయనాలకు మారు పేరు గత 2014 కంటే ముందుకుతెలుగు దేశం పార్టీలో ఉంటు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న తరుణంలో నంద్యాల అసెంబ్లీ ఎన్నికల సమయంలో బహిరంగ సభలో తన రాజీనామ పత్రాలను ప్రజలకు చూపించి రాజీనామా చేసి వైసిపిలో చేరారు.అనంతరం 2019లో అత్మకూరు స్థానం నుండి బారీ మెజార్టితో విజయం సాదించారు. అయితే ఈసారి తన కుమారుడికి టికెట్టు కేటాయించాలని కోరిన కూడా అదిష్టానం వారసులకు నోఎంట్రీ అనే పదాని చూపించింది.దీనితో మరో మారు శిల్పాకే అత్మకూరు టకెట్టు కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే బనగానపల్లె ఇక్కడ కూడా నిత్యం టెక్షన్‌గా ఉంటుంది, 2019లో ఈయన తక్కువ మెజార్టిలో విజయం సాదించిపటికి ఈ సారి కూడా టికెట్టు అయననే వరించనుంది. ఈయన విజయం సాదిస్తే మూడవ సారి శాసన సభ్యునిగా విజయం సాదించినట్లు అవుతుంది. అందుకే బనగానపల్లె వైసిపి టికెట్టు తిరిగి కాటసానిరామిరెడ్డినే వరించ నుండి ఇక నవనందుల కోటలో అదినుండి టెక్షన్ టెక్షన్‌గా ఉంటుంది ఇక్కడ టికెట్టు కోసం చాలామంది పోటీ పడుతున్నారు. ముఖ్యంగా ఇది జిల్లా కేంద్రము కావడముతో దీని విషయంలో అదిష్టానము అచి తూచీ అడుగులు వేస్తుంది.ఇక్కడ ముస్లీంల అదిపత్యము అదికము ఓట్లు కూడా వారివే అదికంగా ఉన్నాయి.దీనికి తోడు ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగు దేశం సీనియర్ నాయకుడు యన్‌యండి ఫరూక్‌ను అభ్యర్థిగా దాదాపు ప్రకటించిందనే చెప్పాలి. అయితే మాజీ యంయల్ఎ నాదే అంటున్నారు కాని 99శాతము టికెట్టు ఫరూక్‌ను వస్తుందని అ రూట్లో ఎన్నికల ప్రచారముకూడా అయన ప్రారంబించారు. ఇక్కడ ఒకనొక సమయంలో కుమారుడిని తపించి తండ్రి శిల్పామోహన్‌రెడ్డికి ఇస్తారని ప్రచారము సాగింది.,అలాగే ముస్లీంకు ముస్లీం అయితే సరిపోతుందని హబీబుల్లాకు ఇస్తారని కూడా సోసియల్ మీడియాలో ప్రచారము సాగింది.దీనికి తోడు నంద్యాల జెడ్‌పిటిసి సభ్యులు గోకుల క్రిష్టారెడ్డి తనకు టికెట్టు ఇవ్వాని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలివారు.సంక్రాంతలి పండుగ రోజును అయనను కలిసి శుబాకాంక్షలు తెలిపి తనకు నంద్యా టికెట్టు ఇవ్వాలిని దరఖాస్తు చేసుకోవడము ఇక్కడ చర్చనియాంశముగా మారింది.అయితే ఎట్టకేలకు శిల్పారవినే టికెట్టు వరించనుందని సమాచారము.ఇక ఉమ్మడి కర్నూలు,.జిల్లా నుండి నేటి నంద్యాల జిల్లాలో సంచనాలకు మారు పేరు అయిన అళ్లగడ్డ దీనిని తలుచుకుంటేనే నాయకులుకు గుండెల్లో గుబులు పట్టుతుంది, ఇక్కడ గత కొన్ని దశాబ్దాల నుండి గుంగుల, భూమాల మద్యనే పోటీ అదికముగా ఉంటుంది ఇక్కడ పార్టిల కంటే వర్గాలదే అదిత్యము కొనసాగుతుంది.ముఖ్యంగా భూమా నాగిరెడ్డి అంటే రాజకీయ పార్టిలో ఒక వెలుగు వెలిగిన వ్యక్తి అయన బ్రతికి ఉన్నంత వరకు ఏ పార్టిలో ఉన్న వరుస విజయాల పరంపర కొనసాగింది.నాగిరెడ్డి మరణం అనంతరం 2019లో గుంగుల వారసుడు నాని విజయం సాదించారు. అయితే ఇక్కడ రెండవ సారి నానికి టికెట్టు రాదని ప్రచారము జోరుగా సాగింది.అయన చెల్లి అవంతికకు టికెట్టు కేటాయించనున్నట్లు మీడియాలో ప్రచురణ జరిగింది..ఇలాగే ప్రస్తుత యంపి పోచాకు ఈసారి టికెట్టు లేదని ప్రచారం సాగుతున్న తరుణంలో అయన ముఖ్యమంత్రి వద్ద ఒక ప్రతిపాదన పెట్టి పట్టు పట్టినట్లు సమాచారం. తనకు యంపి టికెట్టు ఇవ్వక పోతే తన కోడలుకు అళ్లగడ్డ యంయల్ఎ టికెట్టు ఇవ్వాలని పార్టి ఫండ్ ఎంతైన ఇస్తాని పట్టుపడుతున్నట్లు సమాచారం దీంతో అక్కడ నానికి పోచా రూపం టెక్షన్ మొదులు అయిందని చెప్పాలి. దీనితో (నాని) (ఇటీవలప్యాలెస్‌కు పిలిపించారు కూడ అక్కడ రెండు రోజులు పాటు జరిగిన చర్చలు జరిగాయి.ఇలా నంద్యాల పార్లమెంటు ఉన్న 7 నియోజక వర్గాలోని 4 స్థానాలకు దాదాపు కంఫర్మమేషన్ కాగా రెండు స్థానాల్లో టెక్షన్‌వాతావరణము కెలకొనగా ఒక్క ఎస్సి రిజర్వు నియోజక వర్గంలో మాత్రము నేటికి సంధ్గిత కొనసాగుతుంది.ఇక్కడ 2019లో విజయం సాదించిన అర్థర్ పరిస్థితి పోక చక్కలో అడకత్తెర మాదిరిగా మారిందని చెప్పాలి.గతంలో అయన ఐపియస్ కొనసాగారు. అనంతరము మొదటి సారి రాజకీయాలోకి వచ్చి విజయం సాదించారు. అయితే అక్కడున్న సిద్దార్థరెడ్డిని నియోజక వర్గ సమన్వయ కర్తగా నియమించడము అయన అదిపత్యము హవా నేటికి కొనసాగుతుంది.అయన ఇటీవల అయనకు అత్యంత సన్నిహితుడైన ఒక నాటి కాంగ్రెస్ పార్టి శాసన సభ్యుడైన లబ్బివెంటకస్వామిని సియం వద్దకు తీసుకుని వెళ్లారు,అక్కడ ఏమి జరిగిందో ఏమో కాని అర్థర్ ఔట్ అయినట్లు సమాచారము. ఈ ఎస్సి నియోజక వర్గం ఏర్పడినప్పటి నుండి ఎవరికి రెండవ మారు టికెట్టు రాదు.ఇది ఏమి కర్మనో కాని ఎవరు ఇంత వరకు రెండవ మారు శాసన సభ్యులు కాలేదు. నేటి అర్థర్ పరిస్థితి కూడా అదే మొత్తం మీద వైసిపి పార్టిలో వారసుకులు నో ఎంట్రీ చెప్పి పాత కాపులకే టికెట్టు కేటాయిస్తున్నట్లు తెలియవచ్చింది.

## ఏసిబికి అందిన లేఖ దర్యాప్తుకోసం పంపిన.. విజ్ఞాపన మాత్రమే

(మొదటి పేజీ తరువాయి ) : ఏరకమైన విచారణ, దర్యాప్తు పరిశోధన జరగలేదని నేను నమ్ముతున్నానన్నారు. సెక్షన్ 17ఎ నేరం/దర్యాప్తు ప్రారంభమైన తేది నుండి మాత్రమే అమలులోకి వస్తుంది. ఆ నేరం జరిగిన తేది నుండి మాత్రం రాదు. సెక్షన్ 17ఎ కింద అనుమతి లేకుండా చంద్రబాబుపై తీసుకున్న చర్యలు చట్టం ప్రకారం విలువలేనివిగా భావించాలి.తమ దర్యాప్తు సక్రమమేనని సిఐడి వారు, అలాగే చంద్రబాబుపై అరోపణలు అన్నింటిని నిర్ధారించిందని వైసీపీ మీడియా వారు ప్రచారంచేయడం సిగ్గుచేటు.జగన్ కేసులలో ఎన్నిసార్లు క్యాష్ పిటిషన్లు వేసి కోర్టులకు ఎక్కారో, ఎంత మంది ఈప్రక్రియను వాడుకున్నారో గుర్తుకు తెచ్చుకుంటే దీనిని ప్రశ్నించే నైతిక హక్కు ఉండదన్నారు.

## మండలస్థాయి కబడ్డీపోటీల్లో రాణించిన వెల్దుర్తి క్రీడాకారులు

**వెల్దుర్తి, జనవరి17, ప్రభాతవార్త :** మండలస్థాయిలో నిర్వహించిన ఫైనల్ కబడ్డ పోటీల్లో వెల్దుర్తికి చెందిన సచివాలయం-2 పరిధిలోని క్రీడాకారులు రాణించి విజేతలుగా నిలిచారు.వీరికి బుధవారం పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టస్థాయిలో జరిగే పోటీల్లో ఇదే ప్రతిభను కనపరచి రాణించి వెల్దుర్తి గ్రామానికి,మండలానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఇటి ఉపాధ్యాయులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 37వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె

**ఆదోనిలీగల్, జనవరి17, ప్రభాతవార్త;** గత 37 రోజుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, పీఎస్ గోపాల్, రామాంజనేయులు, వీరేష్, అంగన్‌వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, సరోజ, జానకి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె బుధవారానికి 37వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. నిత్యవసర ధరలు ఆకాశానికి పెరిగిన సందర్భంలో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రూ.5 లక్షలు గ్రాట్యుటీని అమలు చేయాలని, అంగన్‌వాడీలు సర్వీసులో ఉండి చనిపోయే కారుణ్య నియామకాల ప్రకారం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేసే అనేక రకాలైన యాప్‌లను తగ్గించాలని, సర్వీసులో ఉండి అంగన్‌వాడీలు చనిపోతే కనీసం మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడంలేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్‌వాడీలకు అమలు చేయడంలేదన్నారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, డీఏ బిల్లులు ఇతర బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, సీఐటీయూ నాయకులు మహానందరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, లక్ష్మన్న, రామాంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు వీరేష , విజయ్, కాంగ్రెస్ నాయకులు లోకేష్, అంగన్‌వాడీ నాయకురాళ్లు రేణుక, పద్మ, మీనాకుమారి, సోమక్క, సరోజ, గీత, వీరమ్మ, రిజ్వానా, శారద, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లన్నీ గుంతలమయం....

**- పొంచి ఉన్న ప్రమాదాలు**

**ఆదోనిలీగల్, జనవరి17, ప్రభాతవార్త;** పట్టణంలోని ప్రధాన రోడ్లలో కొన్ని చోట్ల అక్కడక్కడ గుంతలు గుంతలుగా ఉండడంతో అనుకోని రీతిలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. మున్సిపల్, ఓవర్ బ్రిడ్జి కింద పలు ప్రాంతాల్లో రోడ్లు గుంతలు, గుంతలుగా ఉన్నా కూడా ఆర్అండ్‌బి అధికారులు చరయలు తీసుకోవడం లేదు. ఎన్నికలు సమీపిస్తున్న రీత్యా రోడ్ల మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

- గణేకల్-పాండవగల్ గ్రామాల రహదారి మధ్య భారీ గుంతమండలంలోని గణేకల్-పాండవగల్ మధ్య ప్రధాన రోడ్డులో భారీ గుంత ఏర్పడి నెలలు గడుస్తుంది. ఎన్నో భారీ, చిన్న తరహా వాహనాలు బోల్తా పడ్డాయి. గతంలో ఈ గుంతలో పడి ఓ వ్యక్తి మరణించడం జరిగింది. ఆర్అండ్‌బి అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అవసరముందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఆకస్మికంగా తేదేపా సీనియర్ కార్యకర్త మృతి

**- మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీసీ కుటుంబ సభ్యులు**

**బనగానపల్లెరూరల్, జనవరి17, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో నివాసముంటున్న తేదేపా సీనియర్ కార్యకర్త బీసీ కుటుంబ అభిమాని దూదేకుల ఉసేని(ట్రాక్టర్ ఉసేని) గుండెపోటుతో మంగళవారం అర్థరాత్రి ఆకస్మికంగా మృతి చెందారు.ఈ మేరకు ఉసేని ఆకస్మిక మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి,బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి,బీసీ రామనాథరెడ్డిలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉసేని మృతి బాధాకరమన్నారు.వారి కుటుంబ సభ్యులకు బీసీ కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## డిమాండ్లు పరిష్కరించేదాకా ఉద్యమం ఆగదు

**వెల్దుర్తి, జనవరి17, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన 11 డిమాండ్లు పరిష్కరించేదాకా ఉద్యమం ఆగదు అని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో చేపట్టిన సమ్మె బుధవారానికి 37వ రోజుకు చేరింది. వీరు చేస్తున్న సమ్మెకు ఆమె మద్దతు తెలిపి వారిని ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం జులై నుంచి జీతాలు పెంచుతామని చెప్పారు కాని ఎంత పెంచుతారో ఖచ్చితంగా చెప్పడం లేదన్నారు.దీంతో సమ్మె ఇలాగే కొనసాగుతుందన్నారు. విజయవాడలో 3 సంఘాలతో కలిసి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టామన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా తమ డిమాండ్లను కూలంకషంగా పరిష్కరించాలని కోరారు.అంగన్‌వాడీల సంఘం నాయకులు శిరీష,కామేశ్వరి,రేణుక,వెంకటేశ్వరమ్మ,లక్ష్మీదేవి,షమీనా,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్మాను ఎత్తివేసి అంగన్వాడీల వేతనాలు పెంచాలి

**నందికొట్కూరు, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై పెట్టిన ఎస్మా చట్టాన్ని ఎత్తివేసి వెంటనే వేతనాలు పెంచాలని అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సిపియం పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు గత 35 రోజులుగా తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కారించాలని అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ సమ్మె చేస్తున్నారని, ప్రభుత్వం వారిని అణిచి వేసే ధోరణిలో ఎస్మా చట్టాన్ని తేవడం దారుణమని, రాష్ట్ర ముఖ్యమంత్రి కక్షసాధింపు చర్యలకు పాల్పడకుండా సమస్యలను పరిష్కారించాలని, చర్చల పేరుతో కాలయాపన చేస్తు, గొంతెమ్మ కోర్కెలు అంటు హేళనగా మాట్లాడడం, ప్రత్యమ్నాయం చూసుకుంటామని బెదిరించడం తగదని నాయకులు తెలిపారు. ఇప్పటికైన ప్రభుత్వం సస్పందించి వెంటనే అంగన్వాడీలకు వేతనాలు పెంచి ఇతర సమస్యలు పరిష్కారించాలని లేనిపక్షంలో ప్రత్యక్ష అంధోళనలకు అంగన్వాడీలకు అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపియం నాయకులు ఎం.నాగేశ్వరరావు, బెస్తరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, గోపాలక్రిష్ణ, భాస్కర్‌రెడ్డి, కొంగర వేంకటేశ్వర్లు, ఐటిడిపి ముర్తుజావలి, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, జనసేన నాయకులు నల్లమల రవికుమార్, తేనే నాగరాజు,రాము, కాంగ్రెస్ నాయకులు ఇంతియాజ్‌బాష, రైతు సంఘం నాయకులు బెస్తరాజు, కెవిపిఎస్ నాయకులు రంగమ్మ, లాజరస్, అంగన్వాడీల వర్కర్స్ యూనియన్ నాయకులు పి.మధార్‌బీ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సోమశేఖర్‌రెడ్డి మృతికి ఎంఎల్ఏ నివాళి

**పెద్దకడబూరు, జనవరి 17, ప్రభాతవార్త:** పెద్దకడబూరు వైసిపి మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి తండ్రి సోమశేఖర్‌రెడ్డి తండ్రి సోమశేఖర్‌రెడ్డి మృతిచెందడంతో సమాచారం తెలుసుకున్న మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి,యువనేత ప్రదీప్‌రెడ్డిలు బుధవారం సోమశఖర్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వీరితోపాటువైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,గజేంద్రరెడ్డి, చంద్రశేఖర్ ఆచారి, రామాంజినేయులు,ముక్కరన్న,అర్లప్ప,పూజారి ఈరన్న తదితర వైసిపి నాయకులు మృతదేహానికి నివాళులర్పించారు.మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకు న్నారు.ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం జరిగిన అంత్యక్రియల్లో ప్రదీప్‌రెడ్డి పాల్గొన్నారు.అలాగే ఏపియుడబ్ల్యుజె నాయకులు సోమన్న,భీమన్న,రామన్న,ఏలియాస్, లింగమూర్తి,శివకుమార్‌లు నివాళులర్పించారు.

## పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి బైరెడ్డి సిద్దార్థరెడ్డికి లేదు

**నందికొట్కూరు, జనవరి 17, ప్రభాతవార్త:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి బైరెడ్డి సిద్దార్థరెడ్డికి లేదని ఇప్పటికైన అసంధర్భప్రేలాపనలు మానుకోవాలని జనసేన నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బుధవారం స్తానిక జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ నల్లమల రవికుమార్, తేనే నాగరాజు మాట్లాడుతు ఇటీవలే జరిగిన ఓ కార్యక్రమంలో పవన్‌పై సిద్దార్థరెడ్డి మాట్లాడుతు పవన్ కళ్యాణ్‌ను 5వ తరగతి విద్యార్థులచే కొట్టిస్తానని,ఇతరుల చంకనాకుతు పవన్ తిరుగుతున్నాడని అసభ్య పదజాలంతో విమర్శించాడని, సిద్దార్థరెడ్డికి ఎవరి చంకనాకితే శాప్ చైర్మన్ మరియు రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు అయ్యారో చెప్పాలని, విమర్శలు హుందాతనంగా ఉండాలని, యువకులు కేకలు పెడతారని ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని వారు తెలిపారు. రాష్ట్రం ఓ సైకో చేతిలో నాశనం అవుతుందని తిరిగి అతను వస్తే రాష్ట్రం అధోగతి పాలు అవుతుందని పవన్‌కళ్యాణ్ టిడిపితో స్వచ్ఛందంగా పొత్తు పెట్టుకున్నారని 2024 ఎన్నికల్లో జనసేన టిడిపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఒక్క సారి అని ప్రజలను మభ్యపెట్టాడని, 22 యం.పి.సీట్లు, 151 ఎమ్మెల్యేలను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తానని పలికిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి పదవి కాలం పూర్తి కావస్తున్న దాని ఊసే ఎత్తడం లేదని, కేసులకు భయపడి ఢిల్లీలో పెద్దలకు సాష్టాంగా నమస్కారాలు చేస్తున్నాడన్నారు. జాబ్ క్యాలెండర్ అని హామీ ఇచ్చాడని దానిని అమలు చేయలేదని, దీనిపై బైరెడ్డి సిద్దార్థరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డితో రాష్ట్రంలో నిరుద్యోగ యువకులు జాబ్ క్యాలెండర్ కొరకు ఎదురు చూస్తున్నారని వెంటనే దానిని అమలు చేయాలని ఒక్కసారి అయిన మాట్లాడినట్టుగా నిరూపించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైన సిద్దార్థరెడ్డి మాట్లాడే ముందు ఆలోచించాలని, కేవలం తన సోషెల్ మీడియాలో ప్రచారం కోసం ఏదిపడితే అది మాట్లాడడం తగదన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు రాము, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 19 నుండి కుల గణన సర్వే

**సామాజిక, ఆర్థిక స్థితి సమాచారం కొరకు మాత్రమే - కలెక్టర్ డాక్టర్.సృజన**

**కర్నూలు, జనవరి 17, ప్రభాతవార్త :** ఈ నెల 19 నుండి 28 వ తేదీ వరకు కుల గణన సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడివోలు, మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు. బుధవారం రాత్రి కుల గణన సర్వేపై కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడివోలు, మునిసిపల్ కమిషనర్‌లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుల గణన పై గత నవంబర్, డిసెంబర్ నెలలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు..పాత యాప్ కాకుండా లేటెస్ట్ వర్షన్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకుని వాలంటీర్లు సర్వే నిర్వహించాలని, ఆ మేరకు వారికి ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ ఎంపిడివోలు, మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు.. వాలంటీర్లు యాప్ ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే నిర్వహించాలన్నారు. యాప్ ఏ విధంగా డౌన్ లోడ్ చేసుకోవాలో మాన్యువల్ ఇవ్వడం జరిగిందన్నారు... ఎన్యూమరేటర్ లు, సూపర్వైజర్ లకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇప్పటి వరకు ఇవ్వకపోతే గురువారం ఇవ్వాలన్నారు..గ్రామ,వార్డ్ సచివాలయాల సిబ్బంది, వాలంటీర్ ల ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 28 వ తేదీ వరకు 10 రోజుల్లో కుల గణన సర్వే ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..సెలవుల్లో కూడా సర్వే నిర్వహించాలన్నారు.. ..గ్రామాల్లో కుల గణన గురించి టాం టాం చేయించాలన్నారు..

సామాజిక, ఆర్థిక స్థితి సమాచారం తెలుసుకోవడానికి మాత్రమే కుల గణన ప్రజల సామాజిక ఆర్థిక స్థితి సమాచారం తెలుసుకోవడానికి మాత్రమే చేయడం జరుగుతోందని ప్రజలకు తెలియ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీని ఆధారంగా ఎలాంటి సర్టిఫికెట్లు ఇవ్వడం గాని, ప్రయోజనాలు కల్పించడం గానీ జరగదని ప్రజలకు తెలియ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.. కేవలం సమాచారం కొరకు మాత్రమే ఈ సర్వేని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సర్వే కి వెళ్లినపుడు ప్రజలతో గౌరవంగా, మర్యాదగా మాట్లాడాలన్నారు.. ఎవరినీ అమర్యాదగా గాని, కించపరిచేలా గానీ మాట్లాడకూడదని, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా సర్వే నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు..

## సూపర్ స్పెషాలిటి హాస్పటల్‌లో ఓపీలు త్వరలో నిర్వహిస్తాం

**కర్నూలు అర్బన్, జనవరి 17, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వివిధ విభాగాల హెచ్ఓడిలతో ఆరోగ్యశ్రీ మరియు ఈహాస్పటల్‌పై సమీక్ష నిర్వహించినట్లు అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ డా.వి.వెంకటరంగారెడ్డి తెలిపారు. ఆసుపత్రిలోని పలు విభాగాల్లో ఆరోగ్యశ్రీ ప్రతివారం ఇచ్చే టార్గెట్‌ను పూర్తిచేసి బెస్ట్ ఫర్ఫామెన్స్ చేసిన పీడియాట్రిక్, గ్యాస్ట్రోఎంట్రాలజీ, జనరల్ సర్జరీ ఆరోగ్యశ్రీ సేవలు బాగా చేసినందుకు అయా విభాగాల హెచ్ఓడిలను అభినందించినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ప్రీ అథరేషన్ రిజిస్ట్రేషన్ మరియు అప్రూవ్ చేయడానికి గల తేడా ఎందుకు అలాగే ప్రతికేసు కూడ అప్రూవల్ అయ్యేవిధంగా చూసుకోవాలని అనేదానిపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈహాస్పిటల్ ఇంప్లిమెంటేషన్‌లో పీడియాట్రిక్స్ మరియు సైకియాట్రిక్ డిపార్టుమెంట్ బెస్ట్ ఫర్ఫామెన్స్ చేసినందుకు హెచ్ఓడిస్‌లను అభినందించినట్లు తెలిపారు. ఆసుపత్రిలోని ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ రేడియేషన్ ఆంకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ గైనిక్ విభాగాలలో మరింత ఇంప్లిమెంటేషన్ చేయాలని సంబంధిత హెచ్‌డిలను తెలిపారు. ఆసుపత్రిలో త్వరలో సూపర్ స్పెషాలిటి ఓపీలను ప్రతిరోజు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈకార్యక్రమానికి కర్నూలు వైద్యకళాశాల అడిషనల్ డిఎంఈ అండ్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్, ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా.ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.హరిచరణ్, సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ డా.హేమనలిని, హెచ్ఓడిస్ డా.లక్ష్మీబాయ్, డా.రాధారాణి,డా.శ్రీనివాసులు, ఆర్ఎంఓ డా.వెంకటరమణ, హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్, ఆసుపత్రి ఏడి అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రలో గందరగోళం

**- క్రీడాకారులు ఒకరిపై ఒకరు దాడులు.**



**అవుకు, జనవరి 17, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో గందరగోళం ఏర్పడింది. వివరాల్లోకి వెళ్లితే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి క్రీడలను బుధవారం నిర్వహించారు. అందులో భాగంగా అవుకు, ఉప్పలపాడు గ్రామాల మధ్య కబడ్డీ పోటీలను నిర్వహించగా ఆట మధ్యలో గందరగోళం ఏర్పడి క్రీడాకారులు ఒకరిపై ఒకరు దాడులకు దిగారు. ఆది గమనించిన అధికారులు, ఇతర క్రీడాకారులు పరుగులు పెట్టారు. స్థానిక నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి చొరవతీసుకొని క్రీడాకారుల మధ్య ఏర్పడిన సమస్యలను పరిష్కరించారు. ఈసందర్భంగా చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలను స్పోటివ్‌గా తీసుకోవాలని క్రీడాకారులకు తెలియజేశారు.

## డా.అంబేద్కర్ గొప్ప దార్శనికుడు... - జాయింట్ కలెక్టర్

**నంద్యాల, జనవరి 17, ప్రభాతవార్త:** డా.బీఆర్.అంబేద్కర్ దార్శనికుడని ఆయన చూపిన చూపిన మార్గం అనుసరణీయమని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సామాజిక సమతా సంకల్పంలో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన డా.అంబేద్కర్ ఛాయాచిత్ర ప్రదర్శనను జాయింట్ కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం దళిత సంఘాల నాయకులు, అధికారులత కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈనెల 19న విజయవాడలో రూ.400కోట్లతో 20ఎకరాల్లో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో పాటు 125అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే సామాజిక సమతా సంకల్పం(జన్ జాగీదరి) కార్యక్రమాన్ని ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. డా.అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని జేసీ పిలుపునిచ్చారు. దళిత సమాఖ్య నాయకులు కొమ్ముపాలెం శ్రీనివాసులు, మేకల లింగస్వామి, లక్ష్మన్న, జీవన్‌రాజు, కృష్ణలు మాట్లాడుతూ డా.అంబేద్కర్ జీవిత చరిత్ర, సమాజానికి చేసిన సేవ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి చింతామణి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, డీఎంహెచ్ఓ డా.వెంకటరమణ, డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, జడ్పీ సీఈఓ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్.భీమా పేదలకు ఓ వరం



**నందికొట్కూరు, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వై.యస్.ఆర్. భీమా పథకం పేదలకు ఓ వరం లాంటిదని వైకాపా పట్టణ ఉపాధ్యాక్షులు చింతా విజ్జి తెలిపారు. బుధవారం పట్టణంలోని 13వ వార్డులో కాలా కృష్ణప్రాద్ మృతి చెందాడు. అతనికి వై.యస్.ఆర్.భీమా వర్తించడంతో తక్షణ సహాయం క్రింద రూ.10 వేల రూపాయలను కౌన్సిలర్ శాంతకుమారి, వార్డు ఇన్‌చార్జ్ అందజేశారు. సచివాలయ కన్వీనర్ బాండ్స్ శ్రీను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధిప్రణాళికపై శిక్షణ



**పగిడ్యాల, జనవరి 17, ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ బివి.రమణ అధ్యక్షతనజరిగింది. గ్రామపంచాతీ అభివృద్ధి ప్రణాళిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామసచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం శిక్షకులుగా పరిపాలన అధికారి నాగరాజు, కుమారి వరలక్ష్మిపంచాయతీ కార్యదర్శులు మల్లికార్జున, కోట్ల వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

## ఎదురుపాడు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



**కొత్తపల్లి, జనవరి 17, ప్రభాతవార్త:** మండలంలోని ఎదురుపాడు గ్రామంలోని సచివాలయం వద్ద వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమాన్ని యం.పి.డి.ఓ. మేరి నిర్వహించారు. బుధవారం సచివాలయ కన్వీనర్ రహంతుల్లా అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా రైతుల కోసం పి.ఎం.కిసాన్ సమ్మానిధి, కిసాన్ క్రెడిట్ కార్డులు, పెట్టుబడి సాయం వంటివి, ప్రధాన మంత్రి అవాస్ యోజన, జీవనజ్యోతి, భీమా యోజన, అయూస్మాన్ భారత్, గిరిజనుల ఆరోగ్యం మెరుగు పరిచేందుకు సికిల్సెల్ అనిమియ నిర్మూలన, పాడి పశువుల రైతులకు నేషనల్‌డిసీజ్ కంట్రోలుకార్యక్రమంలో భాగంగా జీవాలకు, వ్యాధి నిరోధక టీకాలు వేయడం వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పుల్లయ్య, వైద్యులు విజయేంద్ర, వెటర్నరి అసిస్టెంట్ అశోక్‌కుమార్, ఏఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 21న వై పి పి ఎంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**ఆళ్లగడ్డ, జనవరి 17, ప్రభుతవార్త:** ఈనెల 21న ఆళ్లగడ్డ వై పి పి ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నామని హెచ్‌ఎం పి వీరరాఘవయ్య తెలిపారు. బుధవారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1960 నుండి 2023 వరకు చదివిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనాలన్నారు. ఈఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉదయం 9.30 గంటల నుండి ప్రారంభం అవుతుందని పూర్వ విద్యార్థిని విద్యార్థులందరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## గెలుపోటములు సమానంగా స్వీకరించాలి



**ఆదోని రూరల్, జనవరి 17, ప్రభాతవార్త :** క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఎంపిడిఓ గీతావాణి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్‌లో జరిగిన ఆదోని గ్రామీణ ఆడుదాం ఆంధ్రా చివరిరోజు క్రికెట్ పోటీలో నారాయణపురం క్రికెట్ జట్టుపై బైచిగేరి క్రికెట్ జట్టు గెలుపొందింది. విన్నర్, రన్నర్ జట్ల కెప్టెన్‌లకు షీల్డ్స్ బహూకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా పోటీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, పిఈటి, పిడి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## తూకాలతో మోసం చేస్తున్న డీలర్‌పై చర్యలు తీసుకోవాలి



**పెద్దకడుబూరు రూరల్, జనవరి 17, ప్రభాతవార్త :** తక్కువ తూకాలతో ప్రజలను మోసం చేస్తున్న డీలర్ ఉచ్చప్పపై చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, ఏఐవైఎఫ్ తాలుక అధ్యక్షులు జాఫర్ పటేల్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దస్తగిరిలు అన్నారు. బుధవారం సిపిఐ ఆద్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని 2నుంచి 3కిలోల వరకు తూకం తారుమారు చేయడం జరుగుతుందన్నారు. అలాగే బిల్లు కంటే అధికంగా పైసలు వసూలు చేస్తున్నారన్నారు. ఇదేమిటని ప్రజలు అడిగితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని విడ్డూరంగా సమాధానం చెబుతున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై మండల ఆర్ఐ మహేష్‌కు ఎన్నిసార్లు విన్నవించినా ఇంతవరకు ఆయనపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ విషయం రిపోర్టర్ రాసినందుకు ఆయనను బెదిరింపులకు గురిచేశారన్నారు. నిజం నిర్భయంగా రాసే విలేకర్లను బెదిరింపులకు గురి చేయడం భాదాకరమన్నారు. తక్షణమే డీలర్ ఉచ్చప్పపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై మండల తహశీల్దార్ వెంటనే స్పందించి మంచి వ్యక్తిని డీలర్‌గా నియమించాలని కోరారు. లేనిపక్షంలో దశలవారిగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామాంజి, బడేసాబ్, అంజి తదితరులున్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీకాశీవిశ్వేశ్వర, శ్రీనాగేశ్వరస్వాముల తిరునాల

**ప్రాతకోట (పగిడ్యాల), జనవరి 17, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట, తూర్పు ప్రాతకోటలో వెలసిన శ్రీ కాశీవిశ్వేశ్వర, శ్రీనాగేశ్వరస్వాముల తిరునాల బుధవారం వసంతోత్స వంతో వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సమీప గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని రంగులు చల్లుకుని ఆనందోత్స వాల్లో మునిగితేలారు. ఈనెల 8వ తేదీన శ్రీనందీశ్వర, శ్రీకాశీశ్వర స్వామివార్ల పల్లకి సేవలతో ప్రారంభమైంది. 12న మేటిసేవలు, 13న స్వామివార్లనుపెండ్లికొడుకును చేసి గ్రామ పురవీధుల గుండా వైభవంగా ఉరేగింపు చేశారు. 14న కల్యాణ మహోత్సవం కనుల పండుగగా జరిగింది. 15న రథోత్స వంలో నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, మాజీ ఎంపిపి ప్రసాద్‌రెడ్డి కాతా రమేష్‌రెడ్డి, గిరీశ్వరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి మాజీ ఇన్‌చార్జ్ బండి జయరాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజర్ జయసూర్య, నాయమణి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ పలుచాని మహేశ్వరెడ్డి, నర్సింహులు, సర్పంచ్ పిట్టం శేషమ్మ, డాక్టర్ పిట్టం నాగశేషులు, నంద్యాల టిడిపి యువతఅధ్యక్షుడు మద్దిలేటిగౌడు, కుమ్మరి గోవిందు, అంబటి శివశంకరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైఎస్‌ఛైర్మెన్ రమేష్‌నాయుడు, పలుచాని విజయమోహన్‌రెడ్డి, శివానందభారతీస్వామి, కోఆప్షన్ సభ్యులు అస్లాంభాష, నందికొట్కూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఉస్మాన్‌భాష, బోయ చిన్న స్వాములు, సమీప గ్రామాల నుంచి అశేషప్రజానికం పాల్గొనడంతో ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. 15వతేది తూర్పు ప్రాతకోటలో రిటైర్డు ఈఈ నూనెపల్లె బాలవెంకటరెడ్డి, క్రిష్ణవేణమ్మ కుమారుడు నూనెపల్లె హరినాథ్‌రెడ్డి ఎపి హైకోర్టు న్యాయమూర్తి బాధ్యతలు చేపట్టడంతో అంబటి మోక్షేశ్వరెడ్డి, చిలకల శంకరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆత్మీయ సన్మానంచేశారు. కర్నూలు జిల్లా 7వ అదనపు మహిళాకోర్టు న్యాయమూర్తి భూపాల్‌రెడ్డి, నందికొట్కూరు సీనియర్ సివిల్ జడ్జి ఇందిరాప్రియదర్శిని, ఏఎస్‌పి నరేంద్రనాథ్‌రెడ్డి, ఆత్మకూరు డిఎస్‌పి శ్రీనివాసరావు ప్రాతకోట చరిత్ర రచయిత నాగేశ్వరావు, యోదుడు కొండారెడ్డి నవలా రచయిత హరిచంద్రారెడ్డి, రచయితన గుంపుల వెంకటేశ్వర్లు, జిల్లాలోని నలుమూలన నుంచి వచ్చిన న్యాయవాదులు దుశ్శాలువాలతో సన్మానం చేశారు. 16న పారువేట నిర్వహించారు. 17న వసంతోత్స వంతో తిరునాల వైభవంగా ముగిసింది. తిరునాలను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు, కబడ్డీపోటీలు, జిల్లా స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు, పొట్టేళ్లపందెం, మొదలగు పోటీలు నిర్వహించి నిర్వాహకులు విజేతలకు నగదు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తూర్పుప్రాతకోట, పడమర ప్రాతకోటలో తిరునాల సందర్భంగా ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా ఆత్మకూరు డిఎస్‌పిశ్రీనివాసరావు ఆదేశాలమేరకు నందికొటూ ్కరు రూరల్‌సిఐ విజయభాస్కర్ ముచ్చుమర్రి ఎస్ఐ విజయశేఖర్, జూపాడుబంగ్లా మారుతి శంకర్, బ్రహ్మణకొట్కూరు ఎస్ఐ నాగార్జున పోలీస్ సిబ్బందితో భారీ బందో బస్తు నిర్వహించారు. దీంతో ఏలాంటి అవాంచనీయ సంఘటనలకు జరగగపోవడంతో పోలీస్‌లు, నిర్వాహకులు ఊపిరి పీల్చుకున్నారు.

## జగనన్న ఆరోగ్యసురక్ష -2లో మెరుగైన వైద్యసేవలు



**కర్నూలు న్యూసిటి, జనవరి 17, ప్రభాతవార్త:** జగనన్న ఆరోగ్యసురక్ష రెండవ విడతలో మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని డిఎంఅండ్‌హెచ్ఓ రామగిడ్డయ్య పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్యసురక్ష రెండవ విడత కార్యక్రమం స్థానిక ఎర్రబురుజు అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో చిదంరావు వీధి 1వ వార్డు సచివాలయం నందు బుధవారం నిర్వహించారు. ఇందులో స్పెషలిస్టు డాక్టర్లుగా డా.నాగేషయ్య ఎంఎస్ ఆర్థో, డా.సుధారాణి ఎండి జనరల్ మెడిసిన్, అప్తాల్మిక్ అసిస్టెంట్ జి దివ్య విచ్చేసి తమ సేవలను అందించారు. ఈసందర భ్ంగా డిఎంఅండ్‌హెచ్ఓ డా.రామగిడ్డయ్య క్యాంపును తనిఖీ చేశారు. డిఐఓ డా.ప్రవీణ్‌కుమార్ ఇమ్యునైజేషన్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం డిపిఎంఓ డా.ఉమా జగనన్నసురక్ష 2.0లో భాగంగా స్పాట్ సర్వేను పరిశీలించారు. డిపిఓ విజయరాజు పాలొ ్గన్నట్లు యూపిహెచ్‌సి మెడికల్ అఫీసర్ డా.మౌనిక తెలిపారు. క్యాంపులో చిదంబరావు, వీధి ప్రజలు పాల్గొని ఆరోగ్యసేవలు ఉపయోగించుకున్నారు. ఇందులో యూపిహెచ్‌సి స్టాఫ్, స్టాఫ్ నర్సులు, ఎఎన్‌ఎంలు, ఆశాలు అందరు కలిసి క్యాంపును విజయవంతం చేశారు.

## గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించండి



**దేవనకొండ, జనవరి 17, ప్రభాతవార్త :** పచ్చని పల్లెటూర్లలో గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవనం కొనసాగించాలని సిఐ కె శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో ఎస్‌సి కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గొడవలు, ఘర్షణలకు తావులేకుండా అన్నదమ్ముల మాదిరిగా కలిసిమెలసి ఉండాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లయితే తమకు సమాచారం అందిస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

## రాష్ట్రంలో రావణ రాజ్యం పోయి చంద్రన్న రాజ్యం రావాలి..

**ఆదోని రూరల్, జనవరి 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రావణ రాజ్యం పోయి చంద్రన్న రాజ్యం రావాలని తెదేపా నాయకులు వడ్డేమాన్ గోపాల్ అన్నారు. చంద్రబాబు అధికారంలోకి రావాలని వడ్డేమాన్ గోపాల్ కేరళలో ప్రసిద్దిగాంచిన శబరిమల కొండపై వెలసిన అయ్యప్ప స్వామిని దర్శించుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమల అయ్యప్పస్వామి ఆశీర్వాదంతో తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు.

## హామీలను నెరవేర్చకుండ బెదిరింపులకు పాల్పడడం తగదు..!



**ఆలూరు, జనవరి 17, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ బెదిరింపులకు పాల్పడుతూ కాలయాపన చేయడం తగదని సిఐటియు మండల కార్యదర్శి షాకీర్, ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు జయశ్రీ, బాలరంగమ్ములు అన్నారు. బుధవారం సిఐటియు ఆద్వర్యంలో 37వ రోజు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు తెలంగాణ కంటే ఎక్కువ వేతనాలు అందించి తమ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగనన్న మాట తప్పాడన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలు, పెన్షన్ 50శాతం ఇవ్వాలని, మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలలో మార్పు చేయాలని, వర్కర్లకు, హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, ప్రభుత్వం సరఫరా చేసే వైఎస్సార్ సంపూర్ణ పోషణలో ఉండే వస్తువులు నాణ్యతమైనవి అందించి లబ్దిదారులకు న్యాయం చేయాలన్నారు. ఫేస్ యాప్ రద్దు చేసి అన్ని యాప్‌లను కలిపి ఒకే యాప్‌గా పెట్టాలని, తమకు రావాల్సిన టిఏ, డిఏ బిల్లులు చెల్లించాలని, ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండ ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ఉపయోగిస్తూ బెదిరింపులకు పాల్పడడం ప్రభుత్వ అవివేకమని హెచ్చరించారు. వీరికి మద్దతుగా చిప్పగిరి మండల రైతు సంఘం నాయకులు అంజి, ప్రజా నాట్యమండలి కాసన్నలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు క్రిష్ణ, అంగన్‌వాడీ వర్కర్స్, హెల ్పర్స్ యూనియన్ నాయకురాళ్లు భారతి, లక్ష్మి, సరస్వతి, సుజాత, వెంకటలక్ష్మి, వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

## ప్రణాళికలు సిద్ధం చేయండి



**మంత్రాలయం, జనవరి 17, ప్రభాతవార్త:** 2024-25 ఆర్థిక సంవత ్సరానికి ఆయా గ్రామాల అభివృద్ధి పనులకు ప్రణిళికలు సిద్ధం చేయాలని ఈఓఆర్‌డి ప్రభావతి అధికారులను కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు జరిగే సమావేశం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా ఈఓఆర్‌డి మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు చర్చించి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించేందుకు ఈ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## 22న పట్టాభిరామ విగ్రహప్రతిష్ఠకు ఏర్పాట్లు

**- అయోధ్య బాలరాముడి ప్రతిష్ఠ రోజే కొలువుదీరనున్న పట్టాభిరాముడు**



**కొలిమిగుండ్ల, జనవరి17, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని కోరుమానుపల్లె గ్రామ సమీపంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గుండం ఆంజనేయస్వామి సన్నిధి సమీపంలో నూతనంగా నిర్మితమవుతున్న పట్టాభిరామ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఈనెల 22న రామజన్మభూమి అయోధ్య బాలరాముడి ప్రతిష్ఠ రోజే ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ కమిటీ వేగవంతంగా చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ఆలయం పూర్తి దశకు చేరుకున్నందున ఏకశిల పట్టాభిరామ విగ్రహ రూపం సైతం పనులు పూర్తి కావడంతో ప్రతిష్ఠకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఇటిక్యాల బాలిరెడ్డి, కాటసాని శివరామిరెడ్డి, కొండయ్య గౌడ్, రామకృష్ణారెడ్డి, శంకరయ్య, విజయ్‌కుమార్ తదితరుల ఆధ్వర్యంలో పట్టాభిరామ ఆలయ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేశారు. ఒకే శిల పై 11 మంది దేవతలతో పట్టాభిరామ విగ్రహం దేశంలోనే అరుదైన విగ్రహంగా కీర్తి దక్కనుందని ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఏకశిల పట్టాభిరామ విగ్రహం రూ.9లక్షలు వెచ్చించి రూపొందించినట్లు వెల్లడించారు. అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠ రోజునే అత్యంత భక్తిశ్రద్దలతో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి పై ప్రణాళిక సమావేశం




**చాగలమర్రి, జనవరి17, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పై మండల అధ్యక్షులు వీరభద్రుడు సమావేశం నిర్వహించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, మండలస్థాయి అధికారులు, కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడ ఏమి అవసరమో వాటిని గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెలుతున్నారని అధికారులు, సర్పంచ్‌లందరూ కూడా అభివృద్ధి పనులను గుర్తించి వాటిని పూర్తయ్యేందుకు పాటుపడాలన్నారు. ఇప్పటికే ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి, రా ష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డిల సహకారంతో మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఏ గ్రామంలో కూడా సంక్షేమ పథకాలు అందలేదని, ఏమి అభివృద్ధి జరగలేదనే మాట ఎక్కడ కూడా వినపడకుండా అభివృద్ధి చేసి చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో భరణికుమారి, టీవోటీ స ్వర్ణకుమార్, ఏపీవో నిర్మల, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, మండలస్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా చెరువు మట్టిని తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న గ్రామస్థులు



**బేతంచెర్ల, జనవరి17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముద్దవరం చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న వాహనాలను గ్రామస్థులు బుధవారం అడ్డుకున్నారు. హిటాచీలతో టిప్పర్లతో మట్టిని తరలిస్తుండగా గ్రామస్థులు వాహనాలను అడ్డుకుని అధికారుల అనుమతులు ఉన్నాయా అని డ్రైవర్లను ఆరా తీయగా తమకు తెలియదని ఒక వ్యక్తి చెబితే మట్టిని తరలించేందుకు వచ్చామని చెప్పినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇదిలా ఉండగా మండలంలోని చెరువులు, కుంటల్లో ఇష్టానుసారంగా ఇటుక బట్టీల నిర్వాహకులు తరలించడం జరుగుతుంది. దీని వల్ల చెరువుల్లో, కుంటల్లో చేరే వర్షపు నీరు మట్టి తవ్వి తరలించిన గుంతల్లోనే ఆగిపోవడంతో చెరువులు, కుంటల కింద సాగుచేసే పంటలకు సాగునీరు అందకుండా పోతుందని వాపోతున్నారు. అలాగే రైతులు పొలాలను సారవంతం చేసుకునేందుకు చెరువుల్లోని మట్టిని తరలించేందుకు యత్నిస్తే వాల్టా చట్టాలు ఏవో సాకులు చెప్పి అడ్డుకునే అధికారులు యథేచ్చగా పట్టపగలే బడాబాబులు చెరువుల్లోని మట్టిని యంత్రాలతో తవ్వి తరలిస్తున్నా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఏది ఏమైనా చెరువుల్లోని మట్టిని అనుమతులు లేకుండా తరలించేవారి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, మండల ప్రజలు కోరుతున్నారు.

## సీసీ రోడ్లు,డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలి



**పత్తికొండ, జనవరి17, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రాజా సాహెబ్, గురుదాస్, రామాంజనేయులు, కారన్న, ఈరన్నలు కోరారు. బుధవారం స్థానిక ఎంపిడివో కవితకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదహైదు సంవత్సరాల నుంచి పేదలు ఆయా కాలనీల్లో కొట్టాలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా బడుగు, బలహీన వర్గాలు నివాసముండే కాలనీల్లో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు ఘోరంగా విఫలం చెందారని వారు ఆరోపించారు. పట్టణంలోని వీకే ఆదినారాయణరెడ్డి నగర్, దిద్దిసేన్, పార్వతికొండ, నల్లగుట్ట కాలనీల్లో మౌలిక సదుపాయాలులేక ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ కాలనీలో ప్రజలు పాముకాటుకు గురవడంతోపాటు దోమలు, దుర్వాసనతో అనారోగ్యాపాలవుతూ ఆసుపత్రులు చుట్టు తిరుగుతున్నప్పటికి ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. వేసిన సీసీ రోడ్ల పై సీసీ రోడ్లు వేస్తున్నారని గ్రామ సచివాలయ నిధులను ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఖర్చు చేయకుండా దుర్వినియోగం చేస్తున్నారని వారు ఆరోపించారు. పర్స ంటేజీలకు కక్కుర్తిపడి రియల్‌ఎస్టేట్ వెంచర్లల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తున్నారు తప్ప పేద ప్రజలు నివాసముండే కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు , ప్రజాప్రతినిధుల పట్టించుకోకవడంతో దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయా కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. లేనియెడల పేదల తరుపున సీపీఐ పోరాటం చేస్తుందనివ వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, శంకరయ్య, నాగేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలమ్మ నియామకం హర్షణీయం

**- డీసీసీ అధ్యక్షులు కె.బాబురావు**



**కర్నూలుకలెక్టరేట్, జనవరి17, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలమ్మ నియామకం పట్ల కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె.బాబురావు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చే దిశగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలపరిచి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు తాను ఉన్నానంటూ భరోసా కల్పిస్తుందని తెలిపారు. అలాగే షర్మిలమ్మ నూతన అధ్యక్షురాలిగా ఎన్నికకావడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నాగమధు యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ముందు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె.బాబురావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగమధు యాదవ్ మాట్లాడుతూ షర్మిలమ్మ నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుంటుందని నాయకులకు, కార్యకర్తలకు మనోధైర్యం ఏర్పడిందని, డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారి కుమార్తెగా షర్మిలమ్మకు ఎంతో గుర్తింపు ఉందని ఇవన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతగానో ఉపయోగపడతాయని భవిష్యత్తులో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి షర్మిలమ్మ ద్వారానే గుర్తింపు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు బతుకన్న, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పాలం సుజాత, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్.ప్రమీల, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జైల్ సూపరింటెండెంట్



**పత్తికొండ, జనవరి17, ప్రభాతవార్త:** నిజాలను నిర్భయంగా రాసే పత్రిక వార్త అని పత్తికొండ సబ్‌జైల్ సూపరింటెండెంట్ ఎస్.చంద్రమోహన్ అన్నారు. బుధవారం పట్టణంలోని సబ్‌జైల్ ఆవరణంలో ఎస్.చంద్రమోహన్‌తో కలిసి స్థానిక ప్రభాతవార్త విలేకరి రాముడు, మధుబాబు 2024 నూతన సంవత్సర వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ వార్త పత్రిక ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కొరకు తన వంతు బాధ్యత నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటి పై అవగాహన కల్పించడంలో పత్రికలు తమ వంతు పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలియజేశారు. పత్రికలు ప్రయాణ సౌకర్యాలు సరిగాలేని మారుమూల గ్రామాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి ఎంతగానో కృషి చేస్తున్నాయని ఆయన తెలియజేశారు. అలాగే ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు జర్నలిస్టులు అహర్నిశలు కృషి చేస్తుంటారని వారి సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, దస్తగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు పార్లమెంట్ స్థానాన్ని యాదవులకు టికెట్ ఇవ్వాలి



**కోడుమూరు, జనవరి 17, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో అత్యధిక జనాభా ఉన్న యాదవులను ప్రధాన రాజకీయ పార్టీలైన వైసీపీ, తెలుగుదేశం పార్టీలు యాదవులను గుర్తించడం లేదని జిల్లా యాదవ చైతన్య సంఘం అధ్యక్షులు శ్రీనివాసయాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్‌లు ఆరోపించారు. బుధవారం కోడుమూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తు త రాజకీయ పార్టీల నేతలు యాదవులను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటుంది తప్ప చట్ట సభలల్లో రానించేందుకు ఆ దిశగా నేతలు ఆలోచించడం లేదన్నారు. ఇప్పటికే అధికార వైసీపీ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డి యాదవులపైన చిన్నచూపుచూపించారన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో తమను మోసగించిన వైకాపాను ఓడించడమే ప్రధాన లక్ష్యంగా ఎంచుకున్నామన్నారు. తమ రాజకీయ ప్రస్థానం గురించి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుపోతున్నామన్నారు. జిల్లాలో యాదవుల్లో సుధర్ఘ రాజకీయ చరిత్ర కల్గిన లక్కీట్టు రాంపుల్లయ్య యాదవ్‌కు కర్నూలు పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించాలని కోరుతున్నామన్నారు. చట్టసభల్లో తమను గుర్తించాలని రాజకీయ పార్టీల అధినేతలను అనేక సార్లు రాజకీయ పార్టీల అధినేతల దృష్టికి తీసుకుపోయామన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లోనైనా జిల్లాలో ఎంపితో పాటు ఎమ్మెల్యే స్థానంను కల్పించాలనే దిశగా యాదవులు రాజకీయ పోరాటాలకు సిద్దమైందన్నారు. ఈ పోరాటంలో యాదవులకు ఎమ్మెల్యే స్థానం కల్పించక పోయినా కర్నూలు పార్లమెంట్ సా ్థనంను కేటాయించాలనే డిమాండ్‌తో కర్నూలు జిల్లాలో పర్యటిస్తూ యాదవులను రాజకీయ చైతన్య వంతులను చేసేందుకు పోరాటపటిమకు సిద్దమయ్యామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సం ఘం ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ యాదవ్, సురేష్ యాదవ్, స్థానిక యాదవ సంఘం నాయకులు రాజు యాదవ్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ప్రణాళికపై శిక్షణా శిబిరం



**గడివేముల, జనవరి17, ప్రభాతవార్త;** గడివేములలోని మండల పరిషత్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరం జీపీడీపీ, బీపీడీపీల ఆర్థిక ప్రణాళిక మీద శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, ఈఓపీఆర్‌డీ కాలిక్‌బాషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు, ఏపీఎం వెలుగు, ఏఈపీఆర్, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త బస్టాండ్‌ని సందర్శించిన ఆర్‌సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్



**ఆదోనిలీగల్, జనవరి17, ప్రభాతవార్త;** ఆదోనిలోని కొత్త బస్టాండ్‌ని ఆర్‌సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.సి. శ్రీకాంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1978లో నిర్మించిన పురాతనమైన బస్టాండుకు ఇప్పటివరకు కనీస మరమ్మతులకి కూడా నోచుకోలేదన్నారు. ఆదోని డివిజన్ పట్టణ, మండల, గ్రామాల పరిధిలోని ప్రజల ప్రయాణంలో ఎక్కువశాతం ఉంటారని, అలాగే ఇతర నగరాల కర్నూలు, బెంగళూరు, అనంతపురం, బళ్లారి అనేక రాష్ట్రాల నుంచి కూడా ప్రయాణికులు ఆదోని మీదుగా రాత్రివేళ ప్రయాణంచే సమయాల్లో బస చేసేందుకు వసతులు కల్పించాలన్నారు. అలాగే తాగునీరు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. మహిళలు వెళ్లే మరుగుదొడ్లకి తలుపులు బదులు కర్టెన్‌లు వేయడం అపరిశుభ్రంగా ఉంచడాన్ని ఆయన ఖండించారు. ప్రయాణికులకు అత్యవసర వైద్య సౌకర్యం కల్పించాలని, బస్టాండు ఆవరణలో ముల్లపొదలు అధికంగా ఉన్నాయని, దీంతో రాత్రివేళ దొంగతనాలు జరిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్ తక్షనమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

